



# కరపత్రం

SINCE 2014

శనివారం అక్టోబరు 18 2025 | సంపుటి : 2 | సంచిక : 15 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




2లో..

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

» బిల్లును అడ్డుకోవడంవల్లనే బిసి బంద్
» బంద్‌కు పూర్తి బాధ్యత బిజెపిదే
» దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి
» బిజెపిని డిమాండ చేసిన డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం,అక్టోబర్17 :**
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు.




## బంద్ ఫర్ జస్టిస్..
# నేడు రాష్ట్ర బంద్

» బిసి సంఘాలకు అన్ని పార్టీల మద్దతు
» బిజెపి లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు

**హైదరాబాద్,అక్టోబరు17:**
బంద్ ఫర్ జస్టిస్ పేరుతో18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, లెఫ్ పార్టీలు కూడా బంద్ఉ మద్దతు ఇచ్చాయి. బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ఆవేదనను తెలియచేయాలని ఆర్ .కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఇప్పటికే అన్ని పార్టీలను నేరుగా కలిసి కోరారు. బిసి బంద్‌కు అందరి మద్దతు ఉందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని ఆ పార్టీ భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి బీసీ బంద్‌ని జయప్రదం చేయాలని సూచించారు. రేపటి బీసీ బంద్‌కి అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.

మిగతాద్ది 2 లో



## హరీష్‌కు మంత్రి సీతక్క కౌంటర్

**హైదరాబాద్:**
క్యాబినెట్‌లో రాద్దాంతం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటరిచ్చారు. క్యాబినెట్‌లో రాద్దాంతం జరిగిందని హరీష్ నిరూపించగలరా? అంటూ సవాల్ విసిరారు. ‘ నిన్న క్యాబినెట్లో ఎలాంటి రాద్దాంతం జరగలేదు.

2 లో



## స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

» ప్రభుత్వం, ఇసిని ప్రశ్నించిన హైకోర్టు
» గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా

**హైదరాబాద్,అక్టోబర్17 :**
తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది.

## ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

» అయినా తనను పక్కన పెడుతున్న పార్టీ
» మరోమారు అక్కసు వెళ్లగక్కిన రాజగోపాల్



2లో..

**నల్లగొండ,అక్టోబర్17 :**
మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంతపార్టీపై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను కాపాడేందుకు తన ఆస్తులు అమ్ముకున్నానని, కానీ పార్టీ తనను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని, తనతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి, అతని కుమారుడికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. తనను మాత్రం పక్కన పెట్టారని మండిపడ్డారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడిన నన్ను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నాయకులు అడ్డుకుంటున్నారని చెప్పారు. ఎక్సైజ్ నిబంధనలకు తోడు నియోజకవర్గ ఎమ్మెల్యే సొంత నిబంధనలు ఖరారు చేయడం మునుగోడు నియోజకవర్గంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే.

## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

» ఆర్ కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి



02

**హైదరాబాద్,అక్టోబర్17 :**
బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు.

## ‘రాష్ట్ర క్యాబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరి తయారైంది’

**హైదరాబాద్:**
కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు సెటైర్లు వేశారు. మంత్రులు వారి పంచాయితీలు చెప్పుకోవడానికే క్యాబినెట్ మీటింగ్‌లు పెడుతున్నారని ఆరోపించారు.



02



## రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా

**హైదరాబాద్,అక్టోబరు17**
హైడ్రా మరో భూమికి విముక్తి కలిగించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని గతంలో ప్రభుత్వం భావించింది. మరోవైపు అశోక్ సింగ్ అనే వ్యక్తి దీన్ని తన భూమిగా చెబుతున్నాడు. ఈక్రమంలో సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ భూమిలో ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించారు. అయినా అశోక్ సింగ్ స్థలాన్ని ఖాళీ చేయడంలేదు. మరోవైపు ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడ్డాడు. అశోక్ సింగ్‌పై లంగర్‌హౌస్, మంగళ్‌హాట్, శాహినాయత్‌గంజ్ పోలీసు స్టేషన్లలో 8కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ కరమంలో హైడ్రా అక్కడ కూల్చివేతలు చేపట్టి, భూమిని స్వాధీనం చేసుకుంది.

## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు



» తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం
» 2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం
» భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం

2లో..

**వాషింగ్టన్,అక్టోబర్17 :**
ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం.




2లో..

## హైదరాబాద్‌లోని విదేశీ నగదు మార్పిడి సంస్థల్లో ఈడీ సోదాలు

**హైదరాబాద్:**
నగరంలోని విదేశీ నగదు మార్పిడి (ఫారెక్స్) సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులు నిర్వహించారు.

02

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

» ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు
» భారీగా ఆయుధాలు అప్పగింత
» వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం

**రాయపూర్,అక్టోబర్17 :**
మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

మొదటి పేజీ తరువాయి

స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

## ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

మొదటి పేజీ తరువాయి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిబంధనల పేరుతో జారీ చేసిన అంశాలపై సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. దీనిపై ఆయన స్పందిస్తూ కేవలం ప్రజలకు మేలు చేసేందుకే అని అన్నారు. నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాలంటే షరతులు పాటించాలని హుకుం జారీ చేశారు. షరతులు పాటించని వారు టెండర్స్ వేయవద్దని,వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మాలని సూచించారు . మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వ్యక్తులు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. వైన్ షాప్‌లు ఊరి బయట మాత్రమే పెట్టాలని,వైన్ షాప్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండవద్దన్నారు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దని , లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదని పేర్కొన్నారు. ఈ రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీతో సంబంధం లేదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్‌ల నిర్మూలన, మహిళల సాధికారతే తన ఉద్దేశమని పేర్కొన్నారు.

## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

మొదటి పేజీ తరువాయి

అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి. పెరోల్ ఫీజుపై అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో కొన్నిరకాల వలసదారులకు అవసరమయ్యే పెరోల్ ఫీజును 1,000 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. వీసా లేదా ఇతర అధికారిక పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించడానికి, ఉండటానికి పెరోల్ అనేది తాత్కాలిక అనుమతి. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే దీనిపై విదేశీయులను అమెరికాలోకి అనుమతిస్తారు. ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఈ పెరోల్ ఫీజును తప్పనిసరి చేశారు. ప్రస్తుతం దీని ఆధారంగా అమెరికాలోకి ప్రవేశించాలంటే విదేశీయులు 1,000 డాలర్ల పెరోల్ రుసుమును చెల్లించాలి. వీటిలో ప్రారంభ పెరోల్, రీ-పెరోల్, పెరోల్ ఇన్ ప్లేస్ లేదా డీహెచ్ఎస్ కస్టడీ నుంచి పెరోల్ వంటివి ఉంటాయి. ఈ రుసుము ఇప్పటికే ఉన్న ఏదైనా ఇతర ఇమిగ్రేషన్ సర్వీస్ ఫైలింగ్ లేదా బయోమెట్రిక్ రుసుముకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇమిగ్రేషన్ అధికారులు సూచించిన సమయం లోపు ఈ రుసుమును చెల్లిస్తేనే పెరోల్ పొందడానికి అనుమతినిస్తారు. ఈ తరహా ఆంక్షలపై ఎన్నారైలు మండిపడుతున్నారు.

## బంద్ ఫర్ జస్టిస్.. నేడు రాష్ట్ర బంద్

మొదటి పేజీ తరువాయి

బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని ఉద్ఘాటించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలో జనగణనలో భాగంగా కులగణన జరగాలని కోరారని పేర్కొన్నారు కాంగ్రెస్ డెడికేషన్ కమిషన్ పెట్టి శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేశామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలని ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి బీసీ బంద్‌కి మద్దతు కోరారని గుర్తుచేశారు. ఆర్. కృష్ణయ్యపై గురుత్వర బాధ్యత ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్. కృష్ణయ్య తెలంగాణలో చేసే ప్రయత్నం ఢిల్లీలో కూడా చేయాలని కోరారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లని ఆర్. కృష్ణయ్య ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించాలని సూచించారు. తాము కూడా మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వారితో కలిసి ఢిల్లీకి వచ్చి ప్రధాని మోదీని, రాష్ట్రపతిని కలుస్తామని తెలిపారు. కాంగ్రెస్ బీసీ కులగణన చేసి, 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. బీసీలకు న్యాయం చేసి బీజేపీ క్రెడిట్ తీసుకున్న తమకు నష్టం లేదని చెప్పుకొచ్చారు. కేబినెట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లుకి ఆమోదం తెలిపి గవర్నర్‌కి పంపించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ అంశంపై ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ చర్చిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వాతంత్రం ఉంటుందని ఉద్ఘాటించారు. అప్పుడప్పుడూ సమస్యలు వస్తాయని.. అవి సద్దుమనుగుతాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో నియంత పాలన ఉండదని.. సమస్యలన్నీ సద్దుమనుగుతాయని తెలిపారు. ఇవన్నీ చిన్న చిన్న సమస్యలేనని, టీ కప్పులో తుఫాన్ లాంటివేనని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

మొదటి పేజీ తరువాయి

అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

మొదటి పేజీ తరువాయి

మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు

దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

మొదటి పేజీ తరువాయి

బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం. సింగరేణి కార్మికులకు దీపావళికి 400 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. సింగరేణి ఖమ్మం జిల్లా నుండే మొదలైందని.. ఇక్కడ మొదలై రాష్ట్రం అంతటా వ్యాపించిందన్నారు. సింగరేణి కార్మికులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దీపావళి శుభాకాంక్షలు తెలి

## హరీష్‌కు మంత్రి సీతక్క కౌంటం

మొదటి పేజీ తరువాయి

క్యాబినెట్ ఎజెండా, ప్రజల సమస్యలు తప్పా ఇంకేమీ చర్చ జరగలేదు. జరగని విషయాలను జరిగిందని మాట్లాడి హరీష్ రావు దిగజారిపోయారు. హరీష్ రావు నీచమైన స్థాయికి దిగజారి మాట్లాడుతున్నారు. నిన్న వ్యక్తిగతంగా సీఎంతో మాట్లాడినపుడు కూడా ఇతర మంత్రుల మీద చర్చ చేయలేదు. రాష్ట్రంలో గన్ కల్చర్ తెచ్చింది బీఆర్ఎస్ పార్టీ. అబద్ధానికి నిలువెత్తు సాక్ష్యం హరీష్ రావు. దండుపాళ్యం, దండుకున్న పాళ్యం బీఆర్ఎస్ పార్టీనే' అని విమర్శించారు మంత్రి సీతక్క.

## 'రాష్ట్ర క్యాబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరి తయారైంది'

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం (అక్టోబర్ 17) తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. హరీష్ మాట్లాడుతూ.. 'మంత్రులు గ్రూపులుగా విడిపోయారు. దంఢుపాళ్యం ముఠాకంటే అధ్వాన్నంగా మారింది. మంత్రుల పంచాయితీ చెప్పుకోవడానికే క్యాబినెట్ మీటింగ్. కేసీఆర్ ఢిల్లీలో తిరిగి లోకల్ రిజర్వేషన్ల వాటా, నీళ్ల వాటాను సాధించారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి కమీషన్లు.కాంట్రాక్టుల వాటాల కోసం కొట్లాడుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరిస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనతో అతితక్కువ ఇండస్ట్రీలు వచ్చాయి. టీఎస్ ఐపాస్ ఏర్పడిన తర్వాత పరిశ్రమల రాక సంఖ్య పెరిగింది. మా హయాంలో పారిశ్రామిక వేత్తలకు ప్రాధాన్యాత ఇచ్చాం. మీరు వ్యాపార వేత్తలకు తుపాకులు గురి పెడుతున్నారు. గన్ కల్చర్ తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లోని విదేశీ నగదు మార్పిడి సంస్థల్లో ఈడీ సోదాలు

మొదటి పేజీ తరువాయి

ఆర్‌బీఐ లైసెన్స్ లేకుండానే సంస్థలు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులపై ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫోరెక్స్ సంస్థల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేశారు. గతంలో ఆర్‌బీఐ అధికారులు నిర్వహించిన దాడుల్లోనూ ఆయా సంస్థల్లో అవకతవకలు బయటపడ్డాయి. దీంతో ఈడీ కూడా దాడులు చేసింది.

అయితే, ఆర్‌బీఐ అనుమతి లేకుండానే బోగస్ పత్రాలతో సంస్థలు నడిపిస్తున్నట్టు బయటపడింది. ప్రిజం ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విక్టరీ ఫారెక్స్, ట్రావెల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, డిజిటల్ ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి కొన్ని సంస్థలు... అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయని ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. ఆయా సంస్థలు ఫెమా నిబంధనలు ఉల్లంఘించాయని ఈడీ పేర్కొంది. ఈ మేరకు దాడుల్లో నకిలీ పత్రాలు, ల్యాప్ టాప్, మొబైల్ ఫోన్‌లు రూ.11.99 లక్షల నగదు, రూ.26.77 లక్షల విదేశీ మారకం స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ అధికారులు తెలిపారు.

## బిసి రిజర్వేషన్ల కోసం ఆంధ్రాలో జెఏసి బిసి బిల్లుపై మోడీతో బాబు మాట్లాడాలి

**26న మరోమారు సమావేశమై జెఏసి ఏర్పాటుకు నిర్ణయం**

పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్‌లో జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల కోసం పోరాటం చేయటంపై హర్షం వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ కుల సంఘాలు భేటీ అయ్యాయి. డాక్టర్ ఎన్. మారేష్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నేతలు, ప్రతినిధులు శుక్రవారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న అన్ని బీసీ కుల సంఘాలు కలసి జేఏసీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం బీసీ బిల్లుతోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని కోరారు. టీడీపీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదగాలన్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు బీసీ బిల్లుపై దృష్టి సారించాలని వినతి చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరుతామన్నారు. చంద్రబాబు బీసీలపై తన చిత్తశుద్ధిని

నిరూపించుకోవాలని అన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఓబీసీల గుండెల్లో చిరస్థాయిగా చంద్రబాబు మిగిలిపోతారని తెలిపారు. బీసీ బిల్లు కోసం యుద్ధాలు అక్కర్లేదని.. లక్షల కోట్ల బ్జడెట్లో అవసరం లేదన్నారు. జనాభాపరంగా బీసీలకు రావాల్సిన వాటా కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో దశలు వారీగా పార్లమెంటులో బీసీ బిల్లు సాధన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎన్ మారేష్ పేర్కొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి భారీ ర్యాలీతో రాక

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ముఖ్య నేతలు తరలివచ్చారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. అలానే బీఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం స్థానికులు కావడంతో ఉపఎన్నిక ఆసక్తికరంగా మారింది. మాగంటి సునీత మినహా మిగిలిన ఇద్దరు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తూ వస్తున్నారు. అయితే స్థానికంగా ఈ ముగ్గురికి గట్టి పట్టుంది. హైదరాబాద్ లోని యూసఫ్‌గూడకు చెందిన వ్యక్తి నవీన్ యాదవ్. ఈయన బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్. నవీన్ యాదవ్ తొలిసారి 2014లో మజ్లిస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడి నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి..భారీగానే ఓట్లు సంపాదించారు.2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన నవీన్ యాదవ్.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ముచ్చటగా మూడోసారి జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే దృఢ నిశ్చయంతో నవీన్ యాదవ్ ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ త్రోబాల్ అసోషియేషన్ కు రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్ యాదవ్ కొనసాగుతున్నారు. ఈ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఎంఐఎం మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.

## ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ హైకోర్టుకు వివరించిన ఇసి తరఫు లాయర్

బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది విద్యాసాగర్ హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ సురేందర్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని గత విచారణ సందర్భంగా ఆదేశించినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం రిజర్వేషన్లను మరోసారి ఖరారు చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ కూడా రాశామని.. సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయం చెప్పడానికి 3 వారాల సమయం కావాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టును కోరారు. ఈక్రమంలో ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు 2 వారాల గడువు ఇచ్చి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## మారుమూల గ్రామాలకు సైతం నెట్ సేవలు

**- రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ బలోపేతం**
**- కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి**

భారతదేశంలో ప్రతి మారుమూల గ్రామానికి భారత్ నెట్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతంలో పరిశ్రమలు రావడానికి కావలిసిన ఎకో సిస్టమ్స్ అభివృద్ధి చేయడానికి అనేక రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒకసారి ఎకో సిస్టమ్ ఏర్పాటు అయిన తర్వాత రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ఖర్చులు ఎక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉండే పోస్టల్ డిపార్ట్‌మెంట్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు.రాబోయే కాలంలో పోస్టల్ సంస్థను ఆదాయం అందించే సంస్థగా తీర్చిదిద్దుతామని పెమ్మసాని చంద్రశేఖర్ ఉద్ఘాటించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబరు 18 2025

# కాసా విశ్వనాథ్ అపార్ట్ మెంట్ భూమిపూజ

## » గుండ్ల పోచంపల్లి,హైద్రాబాద్ లో
## » శ్రీనిక గ్రూప్ ద్వారా మరో ప్రాజెక్ట్







**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి మేడ్చల్**

హైదరాబాద్ గుండ్ల పోచంపల్లి లో "కాసా విశ్వనాథ్" పేరుతో గేటెడ్ కమ్యూనిటీ రెసిడెన్షియల్ అపార్ట్ మెంట్ భూమిపూజ ఈ నెల 24 వ తేదీన, ఉదయం 11 గంటలకు జరగనున్నదని నిర్వాహకులు చావా అజయ్, బైలె రాజేష్, సంతోష్ తెలిపారు. నిర్మాణ రంగంలో ఉన్న శ్రీనిక గ్రూప్ సంస్థల నుండి మరో ప్రాజెక్ట్ ప్రారంభం కాబోతున్నదని అన్నారు.

**మా శ్రీనిక గ్రూప్ సంస్థ "ఐతరేయ ఇన్ ఫ్రా LLP" ఆధ్వర్యంలో నిర్మాణ మవుతున్న "కాసా విశ్వనాథ్" ప్రాజెక్ట్ భూమిపూజ కు ముఖ్య అతిథులుగా**

- » తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్
- » శ్రీ ఈరవత్రి అనిల్ కుమార్ గారు,
- » మల్కాజిగిరి ఎంపీ శ్రీ ఈటెల రాజేందర్ గారు,
- » మేడ్చల్ ఎమ్మెల్యే శ్రీ చామకూర మల్లారెడ్డి గారు,
- » మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ మలిపెద్ది సుధీర్ రెడ్డి గారు,
- » రామగుండం ఎమ్మెల్యే శ్రీ మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు,
- » అంబర్ పేట్ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేశ్ గారు,
- » కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారు,
- » కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ శ్రీ జువ్వాడి నర్సింగ్ రావ్ గారు,
- » తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ సురభి నవీన్ కుమార్ గారు హాజరవుతున్నారని తెలిపారు.

రణధీర్ వాసం పర్యవేక్షణలో, శివప్రసాద్ వాసం మార్గ దర్శనంలో హైదరాబాద్ లో పలు అపార్ట్ మెంట్లు,విల్లాలు,లే అవుట్ లు పూర్తి చేసామని, ఇప్పుడు మా గ్రూప్ నుండి వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్ భూమిపూజ కార్యక్రమానికి రావలసిందిగా తమ కస్టమర్లకు, మిత్రులు శ్రేయోభిలాషులందరికీ పత్రికా ముఖంగా ఆహ్వానం పలుకుతున్నామని అజయ్, బైలె రాజేష్, పంపారి సంతోష్ లు సంయుక్తంగా తెలిపారు.
ఈ శుభ సందర్భంలో కస్టమర్లకు ఆఫర్ ప్రకటిస్తున్నామని,మా మార్కెటింగ్ చీఫ్ శ్రీ అమర్ గారిని ఫోన్ నంబర్ 90599 45994 పై సంప్రదించవచ్చని తెలిపారు.

# ఆదర్శ పాఠశాలలో అధ్యాపక పోస్టు భర్తీ

**- దరఖాస్తులకు ఆహ్వానం**




**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
కథలాపూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పీజీటి ఎకనామిక్స్ అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ అనిత గురువారం తెలిపారు. పీజీ, బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ నెల 17 సాయంత్రంలోపు పాఠశాల సమయంలో దరఖాస్తులు సమర్పించాలని, 18న జరిగే డెమో క్లాసులకు హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు పాఠశాలలో సంప్రదించవచ్చు.

# మెట్‌పల్లి లో నూతన మహిళా మత్స్య పారిశ్రామిక సొసైటీ ఏర్పాటు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం జగిత్యాల జిల్లా మత్స్యశాఖ జిల్లా అధికారి సురేష్ బాబు ఆధ్వర్యంలో నూతన మహిళా మత్స్య పారిశ్రామిక సొసైటీ ఏర్పడింది. ఈ సందర్భంగా పలువురు మహిళలకు పోస్టింగ్ లెటర్స్ అందించారు. సొసైటీ ఏర్పాటుకు కృషి చేసిన సురేష్ బాబుకు మహిళలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ సర్రే శంకర్, సెక్రటరీ గంగన్న, కోశాధికారి మగ్గిడి సురేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శుక్రవారం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు ప్రారంభించారు. నాణ్యమైన మక్కలను 14% తేమతో తీసుకుని క్వింటాకు 2,400 రూపాయల మద్దతు ధర పొందమని రైతులకు సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, సహకార సంఘ చైర్మన్ బద్దం గోపి, రాజకీయ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు అండగా.. గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

**» చిరు వ్యాపారులకు రూ. 2 లక్షల విలువ చేసే 200 గొడుగులు పంపిణీ చేసిన రాజనాల శ్రీహరి**

**కరపత్రం ప్రతినిధి వరంగల్, అక్టోబర్ 17**
గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి శుక్రవారం రోడ్లపై చిరు వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా రూ. 2 లక్షల విలువ గల 200 గొడుగులు పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. అనంతరం రాజనాల శ్రీహరి మాట్లాడుతూ.. గతంలో రోడ్లపై వ్యాపారం చేసే వారికి 10,000 గొడుగులు, 10,000 బెడ్ షీట్లు, 5,000 బియ్యం బస్తాలు పంపిణీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.కరోనా కాలంలో రాజకీయ నాయకులు ఇంటి నుంచి బయటికి రాని సమయంలో తాను పేదల కోసం మందుల ఖర్చులకు డబ్బులు అందించి సహాయం చేశానని శ్రీహరి తెలిపారు. ఎల్లప్పుడూ పేదల పక్షాన ఉండి, వారిని ఆదుకునే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలేపాక ప్రసాద్, సోలా విజయ్, రామచందర్, అఖిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు కంటి పరీక్ష..

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట)**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అద్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కంటి పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 77 మంది పారిశుధ్య కార్మికులకు పరీక్షలు నిర్వహించి, అవసరమగు వారికి ఆపరేషన్ కోసం సిఫారసు చేశారు. మరికొంత మందికి ఐ డ్రాప్స్ అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రోడ్డుపై ఉన్న దుమ్ము ధూళి వల్ల, వయస్సు పైబడిన చూపు మందగించే వారందరికీ ఈ కంటి పరీక్ష ఉపయోగపడుతుందన్నారు. పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటూ పట్టణ సుందరీకరణకు పాటు పడుతున్నవారిలో ముందు వరుసలో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఐ హాస్పిటల్ వైద్యులు, కో ఆర్డినేటర్ నవీన్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సర్వే

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట)**
కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గణాంక కార్యాలయం కరీంనగర్ బృందం జమ్మికుంట పట్టణంలో, సర్వే నిర్వహించారు. వ్యవసాయేతర రంగంలోని చిన్న వ్యాపారాల ఆర్థిక పరిస్థితిని వాటి పనితీరును తెలుసుకోవడం అసంఘటిత సేవా రంగం మరియు అసంఘటిత భవన నిర్మాణాలపై అయ్య ఖర్చులు ఆదాయము మరియు వేయాలపై సర్వే చేసి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గణాంక శాఖ కార్యాలయం అధికారులు గుర్రం శ్రీనివాస్ గౌడ్ ,ఆరే లక్ష్మీనారాయణ , జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి , మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ యం శ్రీనివాస్ మున్సిపల్ ఆర్ పి భాను మరియు శిరీష మున్సిపల్ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు సిపిఆర్ పై అవగాహన..

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట )**
కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రా వారం సిపిఆర్ పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్.వో డాక్టర్ చందు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ వో చందు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ... ప్రజలు ఆరోగ్యంగా ఉన్న అంటూ ధీమాగా ఉండకుండా వైద్యులు సూచించిన బీపీ, షుగర్ వంటి టాబ్లెట్ లు వేసుకునే వారు ప్రతి రోజు ఉపయోగించాలని, ప్రతి 15-30 రోజులకు ఒకసారి వైద్యునితో పరీక్షలకు నిర్వహించుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించబడుతాయని, విధిగా పరీక్షలు చేసుకొని, మందులు ఉపయోగించాలని వారు అన్నారు. సఫాయి కార్మికులు ప్రతి మున్సిపాలిటీకి సిపాయిగా పని చేస్తారని, ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కల్గి ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. కార్డియోపల్మనరీ రీసస్టిటేషన్ (సిపిఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను ఎలా కాపాడగలమో అనే విషయాన్ని గ్రహిస్తే ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందన్నారు. గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స గుండెఎదరోటు, అకస్మాత్తుగా సంభవించే సంఘటనల వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమం వైద్యుడు తులసీదాసు కార్మికులకు నిశితంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పంజాల ప్రతాప్ గౌడ్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, పారిశుధ్య జవాన్లు, కార్మికులు పలువురు పాల్గొన్నారు.


# డబిల్ పూర్ లో లయోలా అకాడమీ కార్యక్రమం



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
డబిల్ పూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ (ZPHS) లో నిర్వహించిన అవగాహన కార్యక్రమం "లయోలా అకాడమీ" ఎం.ఎస్.సి ఫుడ్ టెక్నాలజీ పీజీ విద్యార్థులు ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా జ్ఞానం మరియు బాధ్యతా భావం పెంపుకు దోహదపడింది.
ఈ కార్యక్రమంలో ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, మరియు శుభ్రత వంటి అంశాలపై విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు, పోస్టర్లు, మరియు చర్చల ద్వారా అవగాహన కల్పించబడింది.
విద్యార్థులు చురుకుగా పాల్గొని, తమ పాఠశాల మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే అలవాటు ఏర్పరుచుకున్నారు.
ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, మరియు సమాజాభివృద్ధికి ఎంతో సహాయపడతాయని స్టీఫెన్ ఆశీర్వాదం మరియు ప్రిన్సిపాల్ Fr Dr N B.బాబు అన్నారు.

# జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి

**- జువ్వాడి నర్సింగరావు దరఖాస్తు**



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా నూతన కమిటీ అధ్యక్షుల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లతో పాటు పలువురు కాంగ్రెస్ పరిశీలకులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి దరఖాస్తును అందజేశారు. జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

# ప్రముఖ వ్యాపారవేత రమేష్ చందర్ గుప్తా తల్లి మాతృమూర్తి మరణించిందన్న సంగతి తెలుసుకొని పరామర్శించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి







**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట అక్టోబర్ 17**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత రమేష్ చందర్గుప్త తన తల్లి మాతృమూర్తి మరణించిందని తెలుసుకున్న నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి శుక్రవారం నాడు వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప రాగడను తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో పుణ్యం చేస్తేనే మానవజన్మ రూపంగా మానవుడు జన్మిస్తాడని అలాంటి ప్రముఖ వ్యాపారవేత్త రమేష్ చందర్గుప్త తల్లి మాతృమూర్తి మరణించడం ఎంతో గొప్ప సాగరంగా భావిస్తున్నామని ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి సంతాప రాగడ తెలియజేయడం జరిగిందని భూమిపై పుట్టిన ప్రతి మానవ జన్మ ఎత్తిన వారు నేడు రేపు ఎననాడో ఒకనాడు అందరం మట్టిలో కలవడం ఖాయమని మానవ జన్మ ఉన్నంత సేపు అందరికీ ఎంతో కొంత వారికి ఉన్నటువంటి వాటిలో సదుపాయాలను కలిగించి మానవజన్మ ఎత్తిన సందర్భంగా అందరం సుఖశాంతులతో ఉండాలని ఎన్నో జన్మల పుణ్య ఫలమే మానవ జన్మ అని అటువంటి మానవ జన్మను స్వార్థపర వార్తల కోసం స్నేహ పూర్వ సంబంధాలను కాకుండా అన్నదమ్ముల అనుబంధాలను భార్య భర్త బంధాలను తెగ తెంచుకుంటూ అక్రమంగా ఆశ్రమం సంపాదించుకొని అందరితో చేదోడు వాదోడుగా ఉంటూ ఆస్తులు సంపాదించుకున్నటువంటి వ్యక్తులు తను సంపాదించుకున్నటువంటి ఆస్తిని అనుభవించకుండా తాను మార్గ మధ్యలోనే మరణించడం తధ్యమని మానవజన్మ ఉన్నంతవరకు మానవసేవ మాధవసేవగా అందరం కలిసి మెలిసి ఉండే విధంగానే అందరం ఉండాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నానని నేటి తరంలో మానవుడు ఆస్తులు అంతస్తులు సంపాదించుకోవడమే తప్ప ప్రేమను ఆప్యాయతలు అనే ఆత్మీయతలను మర్చిపోయి తాను తానేమిటోనని తెలియకుండా ఉతిమించిన ఆస్తులతో మీరిన అనారోగ్యాలతో ఎనలేని రోగాలకు గురి అయి తన ప్రాణాన్ని కాపాడుకోవాలని ఎన్నో లక్షలు ఖర్చుపెట్టి ఆస్పత్రులలో చికిత్సలు చేయించుకున్న కూడా తాను జీవంగా ఉండడమే కాకుండా సజీవంగా మరణించిన వారు ఎంతో మంది ఉన్నారని నేటి సమాజంలో ప్రేమ ఆప్యాయతలు ఉంటేనే సజావుగా బ్రతుకు జీవనం సాగుతుందని ఇప్పటికైనా మన మానవ జన్మం ఉత్తము ఇప్పటికైనా మన మానవ జన్మ ను ఎక్కాము తమ జీవం సహచరుడు కూడా అలాంటి వారిని ఒకరికి ఒకరు ప్రేమ ఆపేదలతో ఉంటేనే మానవ జన్మకు సుకృతం జరుగుతుందని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో శివంపేట మాజీ జెడ్పీటీసి మహేష్ గుప్తా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాజీ గ్రంధాలయ చైర్మన్ చంద్ర గౌడ్ శివంపేట మండల మాజీ కోఆప్షన్ చైర్మన్ మన్సూర్ నర్సాపూర్ పురపాలక కమిషనర్ అశోక్ గౌడ్ సోంపేట శివంపేట మండలం బీసీ సెల్ అధ్యక్షులు జి శ్రీనివాస్ గౌడ్ వెల్దుర్తి మాజీ జెడ్పీటిసి రమేష్ గౌడ్ శివంపేట మండల బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్ పలు మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం ఐపీఎస్

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 17**
కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఈ రోజు స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం యొక్క నూతన భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు.





ఇంతకుముందు పోలీస్ కమీషనర్ నివాసం పైన ఉన్న స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని అమరవీరుల స్మారక భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, నూతన భవనం ద్వారా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పెషల్ బ్రాంచ్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, శాంతిభద్రతల పరిరక్షణకు వారి సహకారం ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.
నూతన భవనంలోకి మారిన స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం సేవలను సీపీ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి , విజయకుమార్ , మాధవి, యాదగిరిస్వామి , వాసాల సతీష్ , శ్రీనివాస్ లతో పాటు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ.

**కరపత్రం ప్రతినిధి వీణవంక అక్టోబర్ 17**





కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో గత 35 శుక్రవారాలుగా జరుగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం. తేది:17-10-2025 శుక్రవారం రోజున కీర్తిశేషులు మేకల రాజిరెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా వారి సతిమణి మేకల ప్రమీల మరియు వారి కుటుంబ సభ్యులు ఈరోజు పెద్దమ్మతల్లి దేవాలయంలో 35 వ శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ & అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంభు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుందని, ఈ ఆలయ ఆవరణలో ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని, వాడకుండా మోదుగాకులలో భోజనాలు వడ్డిస్తు, పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేసినారు. అనంతరం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారి చే భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు,కర్రె వెంకట నర్సయ్య,గోనెల మొండయ్య ,గోనెల చంద్,గోనెల అఖిల్, గోనెలరుషికేష్ ,గోనెల బిట్టు,పూదరి రాజేష్, మరియు భగవత్ బంధువులు,భక్తులు పాల్గొన్నారు.

# పార్కిన్సన్స్ డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ సర్జరీలకు హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో ఉత్తమ చికిత్స .

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 17**
పార్కిన్సన్స్ వ్యాధికి సంబంధించిన అల్-ఎన్‌హాన్స్ డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (డిబిఎస్) అనేది అల్-డ్రైవెన్ ప్లాట్‌ఫామ్‌లు ఇస్టిమ్యులేషన్ లక్ష్యాన్ని మెరుగుపరచడం ద్వారా ప్రక్రియను మరింత ఖచ్చితమైనవి , ప్రభావవంతంగా ఎలా చేస్తున్నాయో హైలైట్ చేస్తుంది. డిబిఎస్ అనేది మెదడుకు విద్యుత్ సంకేతాలను పంపడానికి ఒక పరికరాన్ని అమర్చే శస్త్రచికిత్స చికిత్స, వణుకు, దృఢత్వం మరియు మందగమనం వంటి మోటారు లక్షణాలను తగ్గిస్తుంది. మందుల అవసరాలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది అని యశోదలోని డిబిఎస్ వైద్య నిపుణుడు, న్యూరో సర్జన్ డాక్టర్ రాజేష్ అలోగులు అన్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని యశోద హెల్త్ సెంటర్‌లో విలేకరులతో డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ, పార్కిన్సన్స్ వ్యాధికి శస్త్రచికిత్స యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ వ్యాధి నాడీ వ్యవస్థ యొక్క కదలిక రుగ్మత, ఇది కాలక్రమేణా తీవ్రమవుతుంది. నాడీ వ్యవస్థ అనేది కదలికతో సహా శరీరంలోని అనేక భాగాలను నియంత్రించే నాడీ కణాల నెట్‌వర్క కణాలు నెమ్మదిగా ప్రారంభమవుతాయి. మొదటి లక్షణం ఒక




చేతిలో లేదా కొన్నిసార్లు పాదం లేదా దవడలో గుర్తించదగిన వణుకు కావచ్చు. పార్కిన్సన్స్ వ్యాధిలో వణుకు సర్వసాధారణం. కానీ ఈ రుగ్మత దృఢత్వం, కదలిక మందగించడం , సమతుల్యతలో ఇబ్బంది కలిగించవచ్చు, ఇది పడిపోయే ప్రమాదాన్ని పెంచుతుంది.
పార్కిన్సన్స్ వ్యాధి ప్రారంభ దశలో, మీ ముఖం తక్కువ లేదా వ్యక్తీకరణను చూపించకపోవచ్చు. మీరు నడుస్తున్నప్పుడు మీ చేతులు ఊగకపోవచ్చు. మీ మాటలు మృదువుగా లేదా అస్పష్టంగా మారవచ్చు. కాలక్రమేణా లక్షణాలు తీవ్రమవుతాయి. పార్కిన్సన్స్ వ్యాధిని నయం చేయలేనప్పటికీ, మందుల ద్వారా లక్షణాలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. కొన్నిసార్లు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు మెదడులోని భాగాలను నియంత్రించడంలో సహాయపడటానికి శస్త్రచికిత్సను సూచించవచ్చు. ఈ శస్త్రచికిత్స లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుందని ఆయన అన్నారు. డిబిఎస్ లో భాగంగా, పేస్‌మేకర్ లాంటి వ్యవస్థను అమర్చుతారు. ఇందులో మెదడులోని ఎలక్ట్రోడ్‌లు, ఎక్స్‌టెన్షన్ వైర్ , న్యూరోస్టిమ్యులేటర్ (బ్యాటరీ ప్యాక్) ఉంటాయి. ఎలక్ట్రోడ్‌లు నిర్దిష్ట మెదడు ప్రాంతాలకు విద్యుత్ ప్రేరణలను అందిస్తాయి. ఇవి పార్కిన్సన్స్ వ్యాధి లక్షణాలను నియంత్రించడానికి , మెరుగుపరచడానికి సహాయపడతాయి. డిబిఎస్ వణుకు, దృఢత్వం , మందగమనం వంటి ప్రధాన లక్షణాలను తగ్గిస్తుంది. రోగులు "ఆన్"లో ఉన్న సమయాన్ని పొడిగించడంలో సహాయపడుతుంది. అంటే వారికి మెరుగైన మోటారు నియంత్రణ ఉంటుంది , లక్షణాలు తీవ్రమైనప్పుడు "ఆఫ్" సమయాన్ని తగ్గిస్తుంది అని అన్నారు .మ మందుల మొత్తాన్ని తగ్గిస్తుంది. హైదరాబాద్‌లోని హైటెక్‌లోని యశోద హాస్పిటల్ అత్యధికంగా 1,500 డి బి ఎస్ శస్త్రచికిత్సలు చేయడం ద్వారా దేశంలో రికార్డు సృష్టించిందని ,పార్కిన్సన్ రోగులకు సహాయం చేసిందని డాక్టర్ రాజేష్ అన్నారు.

# బీసీ బందును విజయవంతం చేయండి

**కరపత్రం ప్రతినిధి అక్టోబర్ 17 మంథని**



కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పిస్తామని ప్రజల ముందు వాగ్దానాలు చేసి జీవోల పేరట రెండు సంవత్సరాల సమయాన్ని వృధా చేసి బహుజన బిడ్డలను దగా చేసిన ప్రజా వంచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై రేపు అనగా 18/10/2025/రోజున చేపట్టిన బీసీ బంద్ కు మంథని డివిజన్ దళిత నాయకులు ఊట్ల శ్రీను,గద్దల శంకర్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామనీ వారు తెలిపారు బంద్ కు మంథని నియోజకవర్గ దళిత నాయకులు పాల్గొని బీసీలకు సోదర భావంతో ఈ బందును విజయవంతం చేయాలని కోరారు.

# బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కోసం ఈ నెల 18న తలపెట్టిన బంద్ ఫర్ జస్టిస్ విజయవంతం చేద్దాం.

- జక్కే వీరస్వామిగౌడ్ బీసీ జెఏసి రాష్ట్ర కన్వీనర్
- రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు
- సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 17**



ఈనెల 18వ తేదీన బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ వి.జి.ఆర్ నారగొని కో చైర్మన్ దాసు సురేష్ బీసీ కుల సంఘాలు ఒక్కటై బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ముఖ్యంగా 42 శాతం రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు సుప్రీంకోర్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకు రావటానికి జరపనున్న బంద్‌కు అన్ని రాజకీయ పార్టీల మద్దతు ముఖ్యంగా కాంగ్రెస్ బీజేపీ బీఆర్ఎస్ సీపీఐ సిపియం బీఎస్పీ ప్రజా సంఘాలు అంబేత్కర్ సంఘాలు ఎం ఆర్ పి ఎస్ ఉద్యోగ సంఘాలు మద్దతు ఇస్తున్నారు. బీసీలకు జనాభా ప్రకారం రావాల్సిన వాటకోసం కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం కొరకు రిజర్వేషన్లు ఇస్తే కొందరు రెడ్డి జాగృతి పేరుతో కోర్టుల్లో పిటిషన్లు వేసి అడ్డుకోవడం జరిగింది. దానికి నిరసనగా 18 వ తేదీ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 12 గంటల రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపు నివ్వటం జరిగింది. ఈ బంద్ కు ఆర్టీసీ డ్రైవర్స్ అసోషియేషన్స్ పెట్రోల్ బంకులు వీధివ్యాపారులు బ్యాంకులు ప్రతి ఒక్కరు సహకరించి స్వచ్ఛందంగా బంద్ పాటించాలని పిలుపునిస్తున్నాం అలాగే ప్రభుత్వ ఉద్యోగులు కూడా నల్ల బ్యాడ్జీలతో వారి నిరసన తెలియ జేయాల్సిందిగా కోరుతున్నాం. అలాగే ప్రభుత్వ పైవేట్ విద్య సంస్థలు కూడా సహకరించాల్సిందిగా యాజమాన్యాలకు విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులను స్కూల్స్ కాలేజీలకు పంపకుడా సహకరించాల్సిందిగా అలాగే వాహన దారులు ముఖ్యంగా డ్రైవర్స్ అసోషియేషన్స్ సహకరించాల్సిందిగా కోరుతున్నాం. 18 తేదీ బంద్ రోజున బీసీసంఘాలు కులసంఘాలు ఉద్యోగ సంఘాలు అందరు రోడ్ల మీదికి వచ్చి శాంతి యుతంగా నిరసన తెలపాల్సిందిగా రాష్టం లోని ఆయా ప్రాంతాల్లో రాజకీయ పార్టీల ప్రజా సంఘాల మద్దతు తీసుకొని సమిష్టి బాధ్యతగా కలిసి స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాల్సిందిగా కోరుతున్నాం.

# విద్యా సంస్థలు ఎన్‌ఓసి కలిగి ఉండాలి

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 17:**



రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని పాటశాలలు, కళాశాలలు విద్యా సంస్థ నడపడానికి కావలసిన నిరభ్యంతర దృవీకరణ పత్రం (ఎన్‌ఓసి)తో పాటు పారిశుధ్య దృవీకరణ పత్రం (శానిటేషన్ సర్టిఫికేట్) తప్పనిసరిగా కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ అన్నారు. ఈ విద్యా సంవత్సరానికి సంబందించి ఇంకా దృవీకరణ పత్రాలు పొందని విద్యా సంస్థల నిర్వాహకులు నిర్ణీత ధరఖాస్తు ఫారం పూరించి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి ఒక్కొక్క దృవీకరణ పత్రానికి రూ.10 వేల రుసుం చెల్లించి నగర పాలక సంస్థ కార్యాలయంలో సమర్పించినట్లయితే క్షేత్ర స్థాయిలో పరిశీలించి జారీ చేయడం జరుగుతుందని అన్నారు. తనిఖీలు నిర్వహించినప్పడు చెల్లుబాటులో ఉన్న ఎన్‌ఓసి, శానిటేషన్ సర్టిఫికేట్ లేనట్లయితే జరిమానా విధించడంతో పాటు సదరు విద్యా సంస్థపై చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కావున విద్యా సంస్థల నిర్వాహకులు సకాలంలో దృవీకరణ పత్రాలు పొంది సహకరించాలని కోరారు.

# కృష్ణవేణి హైస్కూల్‌లో ఎస్‌ఎల్సీ నిర్వహణ

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 17:**
గోదావరిఖనిలోని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి హైస్కూల్ లో ఎస్ఎల్సీ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ నేర్చుకున్న అంశాలను ప్రదర్శిస్తూ, ప్రాజెక్టులు ప్రదర్శించి, తమ ప్రతిభను వినూత్నంగా చూపించారు. ఈ వేడుకకు ప్రధాన అతిథిగా చైర్‌పర్సన్, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, లీడ్ ఏఈఎం ఐశ్వర్య హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తమ నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం ఎంతో గొప్ప అవకాశం అని, ఇది పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని మంజుల శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి సృజనాత్మకతను ప్రశంసించారు. విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ, ఆర్ట్స్, మరియు భాషా ప్రాజెక్టులను ప్రదర్శించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు.

